# వరమివ్వని వయ్యారిభామ

— డాక్టర్ గంధం సాయి రమేష్

డాక్టర్ సంతోష్ పార్టీకి పిలిచాడు డాక్టర్ రోజర్ కెయిన్‌నీ, అతడి సతీమణి హెలీనా కెయిన్‌నీ పురాతనకాలపు ఫ్లాట్‌లో ఎవరో పూర్వీకులు వదిలిపోయిన విక్టోరియన్ డైనింగ్ టేబిల్ చుట్టూ నాలుగు నాణ్యమైన కుర్చీలు వేసి అతిధులతోపాటు ఒక్కగానొక్క చెప్పుకోదగ్గ చుట్టం యిల్లాలి చెల్లెలు, ముద్దుల మరదలు అయిన వెండీని కూడా కూర్చోపెట్టాడు. ఫ్లవర్ వాజ్‌లో ట్యూలిప్ పువ్వులా, తను కూడా ఒక పాత కుర్చీ వేసుకుని భామామణుల మధ్య పేపర్ వేయిట్‌లా చోటు చేసుకుని కూర్చుంటూ

మనసు దోచుకుని మగాడ్ని మొగుడ్ని చేసుకున్న భార్యారత్నం శారా మాత్రం మూతి ముడుచుకుని కూర్చుంది ఎందుకో? అయినా మర్యాద కోసం వుండి వుండి చిరునవ్వులు చిందిస్తూ అతిధుల్ని ఆనందపరుస్తోంది శారా, క్రిందటి రాత్రి టి వి లో అమెరికన్ కమీడియన్ కెర్లీ మోంటెతో విసిరిన ఛలోక్తులు ముచ్చటించి మురిసిపోతూ.

"శారా.. ఏమిటీ మధ్య బొత్తిగా చిక్కిపోతున్నావు" మాటల మధ్య అడగనే అడిగింది పరిస్థితి పసికట్టి, అతిలోకసుందరిని అనుకుని మిడిసిపడే హెలీనాకెయిన్

నిజానికి ఒకసారి హెలీనా చెస్టర్ సిటీ సుందరి పోటీల్లో సెకండ్ రన్నర్ అప్‌గా ఎన్నికయిన మాట వాస్తవమే మరి!

"భలే దానివే.. బహుశా నీ కంటికి అలా కనిపిస్తున్నానేమో అంతే .చిక్కిపోటమా పాడా.. ఈ రెండు మూడు నెలల్లో కనీసం ఒక హాఫ్ స్టోన్ బరువైనా పెరిగివుంటాము..." అంది శారా ముఖం తుడుపుకి.

"యు మస్ట్ బి జోకింగ్" హెలీనా అబ్బుర పడింది.

"శారా ఈ మధ్య డైటింగ్ చేస్తోందిలే. ఎంత చెప్పినా వినిపించుకోవటం లేదనుకోండి. ప్రిన్సెస్ డయానాలా చిక్కి చూడ ముచ్చటగా తయారవ్వాలని తాపత్రాయ పడ్తోంది మరి . మైండ్ యు... మా శారాకి డయానా పోలికలు చాలా వున్నాయని మీరు గుర్తించే వుండాలి మరి..." అన్నాడు సంతోష్ ముద్దుగా బొద్దుగా వున్న తన భార్య వైపు చిలిపిగా చూస్తూ, ఒత్తుగా ఒబ్బిడిగా పెంచుకున్న నల్లని గెడ్డాన్ని ఒక చేత్తో సవరించుకుంటూ.

"షటప్ సంతోష్ ." మండిపడింది శారా

రోజర్, హెలీనా తెల్లపోయారు శారా దురుసుతనానికి.

వెండీ మాత్రం తనకు పట్టనట్లు గ్లాసులో ఆంగ్లేయ ఆదిమవాసులు సృష్టించిన మాల్ట్‌విస్కీ పోసుకుని ఐసు అయినా వేసుకోకుండా ఆహ్లాదంగా సేవిస్తోంది.

సంతోష్ అర్ధాంగికి ఎదురు తిరగలేదు సరికదా పల్లెత్తుమాటైనా పలకకుండా తన గ్లాసులోవున్న ఒకార్టిని సేవించటం మొదలు పెట్టాడు

"ఇంతకీ విశేషం ఏమిటో చెప్పనేలేదు శారా. ." మాట విసిరాడు రోజర్ కెయిన్ దంపతుల మధ్య ఏర్పడ్డ తాత్కాలిక ఎడబాటును సడలించటానికి, నేర్పుగా సంభాషణ పొడిగిస్తూ.

"ఏ విషయం గురించి మాట్లాడుతున్నావు నువ్వు .." మృదువుగా నవ్వింది శారా.

"అదే హఠాత్తుగా పార్టీ ఏర్పాటు చేస్తేను...నేను, రోజర్ ఏమనుకున్నామంటే—"

హెలీనా అందుకుంది సంభాషణని, భర్తని చూపులతో సముదాయిస్తూ.

"ఏమనుకున్నారేంటి" చురుకుగా చూసింది శారా.

"వాట్ ఎల్స్? వుయ్ తాట్ యు ఆర్ గోయింగ్ టు హేవ్ ఎ బేబీ ... అంట్ యు..?" గట్టిగా అంటే ఎక్కడ విరుచుకు పడుతుందో శారా అని రెప్పలు రెపరెపలాడిస్తూ మాటలు మింగేసింది హెలీనా హైరానా పడుతూ.

"కమాన్ ... డోంట్ బి సిల్లీ" తీసి పారేసింది శారా.

"వెండీ వై డోంట్ యు సెర్వ్ ఔట్ సవ్‌సూప్ ప్లీజ్" అడ్డుతగిలాడు సంతోష్ మరదలికి పని అప్పగిస్తూ.

వెండీ లేచి అందరికీ డిషెస్‌లో వెజిటబుల్ సూప్ పోసి అందించింది

స్పూన్‌తో సిప్‌చేస్తూ రోజర్ అన్నాడు — "లిజన్ శారా... ఏజ్ ఎ మేటర్ ఆఫ్ ఫేక్ట్ నేనూ హెలీనా యిప్పుడు ఆ మూడ్‌లోనే వున్నాం. ."

"ఏ మూడ్‌లో" కళ్లు మిటకరించి చిత్రంగా చూసింది శారా.

"పిల్లల్ని కనే మూడ్‌లో ..." ఫక్కున నవ్వాడు రోజర్.

హెలీనా అందుకుంది అదేదో నవ్వాల్సిన విషయం అన్నట్లు పడి పడి నవ్వుతూ.

అనుకోని హాస్యానికి సూప్ జుర్రుకుంటోన్న సంతోష్ వుక్కిరిబిక్కిరి అయ్యాడు. తడబాటు తప్పించుకోటానికి తల కొట్టుకుంటూ "మైగాడ్" అని అరిచాడు గట్టిగా.

శారా వురిమి వురిమి చూసింది ఏమిటీ న్యూసెన్స్ అన్నట్లు.

"ఆర్ యు ఆల్ రైట్" మరదలు పిల్ల గాభరాపడింది మక్కువగా బావగారి భుజం తడుతూ.

"వాట్‌ఈజ్ ది మేటర్ సంతోష్ యు సీమ్ టు బి సో ఎక్సైటెడ్" అంటూ రోజర్ మరింత హుందాగా నవ్వాడు.

"కొంచంవుంటే గొంతుకి అడ్డంపడి వూపిరాడక చచ్చివుండేవాడ్ని." ఆవేశంగా అంటూ నోట్లోంచి చిన్న లోహపు ముక్కని బయటకు లాగాడు. చేతిలోకి వచ్చిన రవ్వల వుంగిరం చూడగానే అతగాడి ముఖంలో రంగులు మారాయి.

"మైగాడ్ వాట్‌ఈజ్ యిట్" హెలీనా విస్మెర పోయింది.

"అవర్ వెడ్డింగ్... రింగ్" అంటూ — "యిది నీవనేకదూ..." భార్యవైపు గుచ్చి గుచ్చి చూశాడు సంతోష్. అతడి కళ్ళల్లో కోపంలేదు మాటల్లో కాఠిన్యత కొంచమైనా కనిపించలేదు

హెలీనా, రోజర్ ఒకరి ముఖాలు ఒకరు చూసుకున్నారు ఏంచేయాలో తోచక.

వెండీ మాత్రం తమాషా కనిపెడ్తోంది ఒక కంటితో, తనలో ఎలాంటి త్రొటుపాటు కనిపించనివ్వకుండా, కూర్చున్న చోటునుండి కదలకుండా

"ఎస్ .. అయ్ డిడ్ యిట్" అరిచింది శారా వుగ్రరూపం ధరిస్తూ.

విషయం విషమిస్తోందని గ్రహించి, వున్న చోటునుంచి హఠాత్తుగా లేచి వంటగదివైపు నడిచింది వెండి "ఎక్స్‌క్యూజ్‌మి" అంటూ.

"బట్...వై" సంతోష్ స్తంభించి పోయాడు గద్దించి అడిగే ఓపిక లేనట్లు తనలో తాను గొణుక్కుంటూ.

"ఎందుకా.. ఎంతకాలం యిలా నీతో వేగగలను చెప్పు... నువ్వో నేనో... యిద్దరిలో ఎవరొకరం తెగించాలి... గుండెల్ని దండిస్తోన్న ఈ ఆవేదనని ఎంతకాలం దాచుకోమంటావు చెప్పు.. ఎప్పటికో ఒకప్పటికి నువ్వు గ్రహించక పోతావా అనుకున్నాను .. కాని నువ్వో పెద్ద ఫూల్‌వని కాస్త ఆలస్యంగానైనా తెలుసుకో గలిగాను . థేంక్ గాడ్ ఫర్ దట్... నువ్వూ, నీ యిండియన్ మెంటాలిటీ .. మై గాడ్ . బ్లడీ తింగ్ అయ్ కాంట్ విత్ స్టేండ్ ఎనీ లాంగర్ నీ సెంటిమెంట్‌లు, చేదస్తాలు నాకు గిట్టవని నీకు బాగా తెలుసు .. అయినా నీ నడవడిక మార్చుకోలేదు నువ్వు .. పైగా నీ కోసం నన్ను కట్టడిచేశావు.. కట్టిపడేశావు ఓ స్పేర్ పార్ట్‌లా.. అయ్ హేట్ యు . సంతోష్ అయామ్ ఎ ఫ్రీ వుమన్. . నాట్– ఎ ప్రిజనర్. . మీ యిండియన్ లేడీస్‌లా నాల్గు గోడలమధ్య పడి నలిగిపోటం నాకు చేతకాదు.

డోంట్ యు ఎవ్వర్ డేర్ టు తింక్ ఆఫ్ ఎన్ యింగ్లీష్ వుమన్ లైక్ దట్ అండర్‌స్టేండ్ .. ఎనీ వే. హౌ ది హెల్ తియ్ గాట్ యిన్ వాల్వ్‌డ్ విత్ యు... ఏదో స్నేహం చేస్తే చేసేనేమోకాని పెళ్ళివరకూ ఎలా రానిచ్చానో నాకు యిప్పటికీ అర్థంకాటంలేదు... బ్లడీ హెల్. ." అంటూ ఆవేశంగా డైనింగ్ టేబిల్ దగ్గరనుంచి లేచి కాలితో కూర్చున్న కుర్చీని విసిరితన్నింది తరుణీమణి శారా సంతోష్‌కుమార్, మేడ మెట్లవైపు పరుగెడుతూ.

"శారా .. లిసన్... ప్లీజ్" వేడుకుంటూ వెంటపడ్డాడేకాని అర్ధాంగిని మాత్రం ఆపలేక పోయాడు.

వడివడిగా పైకి చేరుకున్న ఆ పసిడిబొమ్మ వైపు అచేతనంగా చూస్తూ క్రింద మెట్టు దగ్గరే చైతన్య శిల్పమై నిలబడిపోయాడు సంతోష్, ఎనలేని అవమానంతో తలదించుకుని నిలబడిపోతూ

అతిథులు మాత్రం అసలు విషయమే అర్థంగాక అవాక్కయి కూర్చుండిపోయారు పేపర్ నేప్‌కిన్స్‌తో చేతులు తుడుచుకుంటూ!

* * *

లండన్ మిడిల్ సెక్స్ హాస్పిటల్‌లో తను యింటర్నీగా పనిచేస్తున్న రోజుల్లో శారాతో పరిచయం అయ్యింది సంతోష్‌కి అప్పటిలో శారా స్టూడెంట్ నర్స్‌గా వుండేది అదే





కాలిన గాయాలకు ప్రత్యేక చికిత్స




కాలిన గాయాల బాధే వేరు
కాలిన గాయాలు చురుక్కుమంటూ నొప్పి పెడతాయి. కాలితే పొక్కులు లేస్తాయి. వాటికి కావలసింది గాయాలను మాన్పే మందు—బర్నాల్ యాంటిసెప్టిక్ క్రీమ్. బర్నాల్ చల్లదనాన్నిచ్చి వెంటనే ఉపశమనాన్నిస్తుంది. పొక్కులు లేవకుండా వెంటనే ఆపుతుంది. కాలిన గాయాలను త్వరగా మాన్పే మందు, బర్నాల్ యాంటిసెప్టిక్ క్రీమ్‌లో ఉంది.

ఎప్పుడూ బర్నాల్‌ని ఇంట్లో ఉంచుకోండి.

**బర్నాల్**

కాలిన గాయాలకు ప్రత్యేక చికిత్స

BC 5641




హాస్పిటల్‌లో. పుట్టి పెరిగిందీ, విద్యాభ్యాసాలు కొనసాగించిందీ అంతా యింగ్లాండ్‌లోనే అవ్వటంతో సంతోష్ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకి సంకెళ్ళు వేసేవాళ్ళే లేకపోయారు అందుకే ఆ పరిచయం పరిణయంగా మారటానికి ఆరు నెలలు కూడా పట్టలేదు తరువాత కొన్ని సంవత్సరాలు వాళ్ళ సంసారయానం అత్యంత సునాయాసంగానే సాగిపోయింది దేవేంద్ర భోగాలకి దారితీస్తూ ప్రేమ పాతబడ్డాక, ఆటలు అలవాటు అయ్యాక వాళ్ళకి అనిపించి వుంటుంది — ఏదో కావలసింది కరువయ్యిందనీ యింకేదో ఆనందం లోపిస్తోందనీ. మనసు కోరింది వెదుక్కోటంతోనే ఏర్పడివుంటాయి వాళ్ళ యిద్దరిమధ్యా ఎనలేని మనస్పర్థలు అపార్థాలు అనర్థాలకి దారితీయటంలో ఆశ్చర్యం ఏముంటుంది ?

మర్నాడు హాస్పిటల్‌లో ఒకరికొకరు ఎదురైనప్పుడు మర్యాదగా పలకరించాడు రోజర్.

"సారీ సంతోష్ నిన్న రాత్రి అలా జరుగుతుందని అనుకోలేదు రియల్లీ వుయ్యార్ టెరిబులీ సారీ ఫర్ ఆల్ దట్ ." అన్నాడు సముదాయింపుగా.

"ఓ నో యు డోంట్ హేవ్ టు సే సారీ . అయ్ మస్ట్ సే దట్ అయామ్ రియల్లీ సారీ ఫర్ ది లాస్ట్ నైట్స్ ఫస్ శారా యింతకుముందు ఎప్పుడూ అలా ప్రవర్తించలేదు మరి జరగకూడనిది జరిగినందుకు నేను చాలా చింతిస్తున్నాను ." అన్నాడు సంతోష్ భార్య తెచ్చిన తలవంపుకి తలవంచుకుంటూ.

"డోంట్ వర్రీ సంతోష్ . నాకూ హెలెన్‌కీ మధ్య రోజుకి ఒకసారైనా తగువు రాకుండా వుండదు మరి — సంసార మన్నాక అలా ఏదో మాట మాట వస్తూనే వుంటుంది . సర్దుకుపోవాలేకాని మనస్పర్థలు పెంచుకుంటే ఏం మిగుల్తుంది చెప్పు ...

సెపరేషనో... డివోర్సో తప్పించి ఈ దేశం సంగతి... యిక్కడి మనుషుల సంగతి నీకు బాగా తెలుసుగా...ప్రత్యేకించి చెప్పడం ఎందుకు" అన్నాడు రోజర్ అనునయంగా భుజం తడుతూ.

"బట్ . . స్టిల్ ... అయ్‌కాంట్ అండర్‌స్టేండ్ ... శారాకి అంత కోపం ఎందుకు రావాలబ్బా ... నన్ను చంపాలన్నంత ఆవేశం వచ్చిందంటే ఏదో పెద్ద కారణం వుండి వుండాలి .. నా సంగతి నీకు బాగా తెలుసుగా నువ్వేచెప్పు నేను ఎలాంటి మనిషినో ."

"అయ్ నో .. అయ్ నో " రోజర్ బుర్ర వూపాడు యిబ్బందిగా ముఖం పెడుతూ.

"ఎవరికైనా ఎప్పుడైనా అపకారం చేశానా చెప్పు. . ఏ మాట అంటే ఎవరి మనసు నొచ్చుకుంటుందో అని మౌనంగా కూర్చుంటే మీ

అందరూ నన్ను ఎలా ఆటపాట్టిస్తుండేవారో గుర్తులేదా రోజర్ మెడికల్ యూనివర్సిటీలో చేరినదగ్గర మంచీ చూస్తున్నావు నన్ను... వాలో ఏమైనా మార్పు వచ్చిందంటావా.''

ఎనలేని ఆవేదనలో ఏదేదో వూహించు కుంటూ వువన్యసించాడు.

''అయ్ నో ఆల్ దట్ ... యు డోంట్ హేవ్ టు టెల్‌మి.''

మాటలతో మిత్రుడి మనసు మళ్ళపెట్ట టానికి ప్రయత్నించాడు రోజర్ సంతోష్ వైపు సానుభూతిగా చూస్తూ.

''దెన్ వై ... శారాకి ఏమి అన్యాయం చేశానని యిలాంటి పని చేసి నలుగురిలో నాకు యింత తలవంపు తీసుకురావటానికి ప్రయత్ని స్తోంది చెప్పు...'' ఆవేశంగా అరిచాడు సంతోష్, తాము నిలబడి వున్నది హాస్పిటల్ కారిడోర్ అన్న సంగతి మర్చిపోయి.

''కమాన్ సంతోష్ కామ్‌డౌన్. . లిసన్ వై డోంట్ వుయ్ గో టు మైరూమ్స్ అండ్ టాక్ ..'' అంటూ మాట మార్చి తీసుకు వెళ్ళాడు రోజర్ కంగారుతో నిలువెల్లా కంపించి పోతోన్న సంతోష్‌ని సున్నితంగా చేయి పట్టుకుని లాక్కొనివెళ్తూ.

ఆ సంఘటన జరిగిన మర్నాడే సంతోష్ మార్క్స్ అండ్ స్పెన్సర్ డిపార్టుమెంటల్ స్టోర్సుకి వెళ్ళాడు. ఓ కొత్త సూట్‌లోంచి జాకెట్ తీసివేసుకుని అద్దం ముందు నిలబడి చూసుకుంటున్నాడు వంటికి కోటు నప్పిందో లేదో పరీక్షించుకుంటూ.

''వాట్ ఎ సర్‌ప్రైజ్. .'' అంటూ దగ్గరకు వచ్చి భుజం తట్టింది హెలీనా.

వులిక్కిపడ్డాడు సంతోష్ వూహించని పలకరింపుకి పులకరించిపోతూ.

''ఓ . హెలీనా నువ్వా... ఎవరో అను కున్నాను'' అన్నాడు మాట తడబడుతూ.

''వాటీజ్ ది మేటర్ విత్ యు సంతోష్.. నీ పద్ధతేమీ నాకు నచ్చలేదు సుమా'' అంది హెలీనా మృదువుగా మందలిస్తూ

''ఏ విషయంలో '' చిరునవ్వు తెచ్చి పెట్టుకున్నాడే కాని కళ్ళల్లో మాత్రం ఏదో తెలియని కంగారు యింకా కదలాడుతూనే వుంది

''అదే ఆ పిరికితనమే పనికిరాదు అంటు న్నాను మగాడు అన్నాక కాస్త మొండిగా మొరటుగా వుండాలి . నీడని చూసి జడుసుకునే మగాడి జీవితం యిలాగే వుంటుంది . ఆడదాని చేతిలో ఆటబొమ్మలా'' ఆఖరి మాటలు తేల్చేసింది హెలీనా ఓ అందమైన నవ్వుతో హారతి యిస్తూ.

ఆ అందాల దొరసాని అంత చొరవ తీసు కుంటుందని అనుకోలేదేమో సంభ్రమపడ్డాడు సంతోష్. విజ్ఞానంతో గూడుకట్టుకున్న విలువైన అతగాడి మెదడు మరింత మొద్దుబారింది ఆ క్షణం మారుమాట్లాడలేక.

''సారీ టు సే దిస్ సంతోష్...'' మరింత దగ్గరకి వచ్చి, మత్తెక్కించే ఎత్తైన ఛాతీని మోచేతికి తగిలేలా ఆనించి సంతోష్ మనసుని శాంతిపచేసింది హెలీనా మాటలతో.

''యు ఆర్ ఎ స్మార్ట్‌మేన్... లుక్ యు ఆర్ ఏజ్ వైట్ ఏజ్ అయామ్ .. నీకు ఏం తక్కువయిందని చెప్పు ఇలా భయపడుతూ బ్రతక టానికి... శారాకి ఆ మాత్రం బుద్ధి చెప్పలేవా;. నువ్వు కసరుకొని కాస్త గట్టిగా చెప్తే ఎందుకు వినదు... ఆడది ఏ దేశానికి చెందినా కట్టుకున్న వాడి అదుపాజ్ఞలు కరువైతే మిడిసిపడుతుంది, మతిమీరి ప్రవర్తిస్తుంది... ఎదురు తిరిగితె ఏమీ చెయ్యలేదు ఏ ఆడదీ... చూడు సంతోష్... శారా సంగతి నీకంటే నాకు బాగా తెలుసు ... భయభక్తులు లేకుండా పెరిగింది. . అదృష్టం కొద్దీ నీలాంటి అమాయకుడ్ని చేజిక్కించుకుంది.. ఏమాటకామాటే చెప్పకోవాలి... నువ్వు నాకు... శారా రోజర్‌కీ దక్కాల్సిందనుకో పొరపాటున ఆ జీసస్ తప్పు త్రోవల్ని పంపించాడు మీ యిద్దర్నీ'' చిలిపిగా నవ్వింది

కల్మషంలేని ఆ కోమలాంగి కళ్ళల్లో ఏవో తెలిసీ తెలియని కోరికలు చిందులు త్రొక్కాయి కాని ఆ భారతీయుడికి మాత్రం ఆ తియ్యని చూపుల్లో మెరుపులు నీలాకాశంలో మిలమిలలాడే తారలే అయ్యాయి. వాటిలో అర్థాలు అవగాహన చేసుకోటానికి అవకాశం చిక్కలేదు సంతోష్‌కి. ఆ క్షణం అతి సందడిగా వున్న ఆ స్టోర్‌లో, కొంత వేదనతోపాటు స్టోర్‌లో దొరలు దొర సానులు తమనే గమనిస్తున్నారేమో అన్న తలంపు రాగానే ఏదో తెలియని గుబులు కలిగింది అతగాడి గుండెల్లో

''యింతకీ శారా యిప్పుడు మామూలు మనిషి అయినట్లేనా లేకపోతే యింకా అలాగే పెంకిగా ప్రవర్తిస్తోందా'' అడిగింది హెలీనా ఆప్యాయంగా.

''నో నో.. షి ఈజ్ ఎ రియల్ నైస్ గర్ల్... శారా అంటే నాకు ఎంత యిష్టమో నీకు తెలుసుగా'' చిన్నగా నవ్వి సర్దిపుచ్చుకున్నాడు సంతోష్.

''ఓ...వెల్... అయ్ మస్ట్ గో నౌ.. ఫ్రండ్స్ వెయిట్ చేస్తున్నారు బయట...'' అంది హెలీనా మూతి ముడుచుకున్నా మురిపంగా నవ్వుతూ.

''ఆర్ యు ష్యూర్... అయ్ కెన్ గ్యివ్ యు ఎ లిఫ్ట్ యిఫ్ యు వాంట్.''

''నో థేంక్యూ...శారాతో చెప్పు సాయంత్రం వీలు చూసుకుని ఫోన్ చేస్తానని'' అంది అక్కడ నుంచి కదిలే ప్రయత్నంచేస్తూ.

''శారా యిప్పుడు యింట్లో వుండటం లేదుగా .. ''అన్నాడు సంతోష్ తగ్గు స్వరంతో చటుక్కున ఆగి — ''ఎక్కడికి వెళ్ళింది'' అని అడిగింది కుతూహలంగా చూస్తూ.


''ఏమో తెలీదు... మూడు రోజాలనుంచి యింటికి రావటం లేదు మరి. .'' సంతోష్ చూపుల్లో విచారం వ్యక్తమయ్యింది.

''వాట్ ఎ సర్‌ప్రైజ్... ఒక వేళ సిస్టర్ దగ్గరకి వెళ్ళిందేమో'' అంది హెలీనా.

''నేనూ ముందు అలాగే అనుకున్నాను.. కాని వెండికి ఫోన్‌చేస్తే అక్కడికి రాలేదని చెప్పింది...'' అన్నాడు సంతోష్ బాధతో బొంగురుపోయిన కంఠాన్ని మెల్లగా సవరించు కుంటూ.

''మై గుడ్‌నెస్ .. యింకెక్కడికి వెళ్తుం దబ్బా... ఎనీ వే .. టెల్ మి వెన్ షి కమ్స్ బేక్ అయ్ విల్ టాక్ టు హెర్ ..'' అంటూ అనురాగపూర్వకంగా అతడి చేయి అందుకుని నెమ్మదిగా నిమిరి, సుకుమార సౌందర్యం చెదిరి చిందేలా వయ్యారంగా నడించిది, కళ్ళల్లో కదలా డోతున్న కుతూహలాన్ని, కనువిందుచేసే ఓ చిరునవ్వుతో కప్పిపుచ్చుకుని ''బై బై''చెప్తూ

ఆ చివరి చూపుల్లో తొణికిసలాడిన తేలిక తనాన్ని మాత్రంతట్టుకోలేకపోయాడు సంతోష్



అతగాడి మనసు వుద్రేకంతో, వుక్రోషంతో ఎడారిలో అడ్డులేని సూర్యుడిలా మండిపోయింది?

* * *

మరో వారం రోజులు తిరగకుండానే. ఓ చిత్రమైన సమస్యలో చిక్కుకోవలసి వచ్చింది సంతోష్.

అతడు హాస్పిటల్‌లో డ్యూటీలో వున్నప్పుడు యింటికివచ్చి, విలువైన తన బట్టలు, బంగారపు వస్తువులు అన్నీ సర్దుకుని చప్పుడు కాకుండా యిల్లు వదిలి పోయింది శారా. ముఖం తుడుపుకి 'నీతో నాకు యింక పొత్తు కుదరదు కాబట్టి మనిద్దరం కలిసి వుండాలనుకోటం కానిపని... కాదని ప్రయత్నిస్తే ఎవరికీ సుఖశాంతులు వుండవు... అందుచేత ఈ కాపురం ఈ జన్మకి సరి — ఎవరి దారి వారు చూసుకోటం మంచిదేమో ? ' అంటూ ఓ చిరులేఖ రాసి, భర్తకి కనిపించేలా బార్ యూనిట్ మీద సగం త్రాగిన విస్కీ సీసాని బరువుగా పెట్టి పోయింది ఆ యిల్లాలు శాశ్వతంగా సంతోష్‌కి స్వస్తి చెప్తూ.

ఆ వుత్తరం చూసుకుని గొల్లుమని ఏడ్చాడు పసిబిడ్డలా.

అంత అయోమయంలో ఏంచేయాలో తోచక, అర్ధరాత్రి అయ్యిందన్న విషయం కూడా పట్టించుకోకుండా రోజర్‌కి ఫోన్ చేశాడు పిచ్చిగా.

రోజర్, హెలీనా వున్నపళంగా బయలుదేరి వచ్చారు, చెప్పుకోదగ్గ ఆప్తులు, ఆత్మీయులు లేని ఆ స్నేహితుడ్ని ఓదార్చి తెప్పరిల్లచేయటానికి.

"సంతోష్ నువ్వు యిలా చంటిపిల్లవాడిలా కంటతడి పెట్టటం నాకేమీ నచ్చలేదు సుమా... కమాన్ పుల్ యువర్ సెల్ఫ్ టు గెదర్... నిన్ను వదిలిపోయిన ఆ వగలాడి కోసమా యింత విలపించేది. . ఛ...ఛ... యిదేమీ బాగుండలేదు. నీకు గుర్తుందో లేదో కాని చాలాసార్లు చెప్పాను మరి . శారా నీకు ఏమాత్రం తగదని... ఎలాగో నిన్ను వలలో వేసుకుని తన యింటివాడ్ని చేసుకుందిగాని నిన్ను పొందే అర్హత మాత్రం ఆమెకి ఏమాత్రం లేదని నా అభిప్రాయం... కావాలంటే రోజర్‌ని అడుగు . వాట్ డియర్... డోంట్ యు ఎగ్రీ. '' అంటూ భర్తవైపు చూసింది హెలీనా కళ్ళతో చిన్నగా సైగచేస్తూ.

"అఫ్‌కోర్స్ . అఫ్‌కోర్స్" అంటూ మాట తప్పించి — ''జరిగిందేదో జరిగిపోయింది కాని నువ్వు యిలా వర్రీ అయ్యి లాభంలేదు సంతోష్.. కమాన్ కంట్రోల్ యువర్ సెల్ఫ్ .'' అన్నాడు రోజర్ అనునయంగా చూస్తూ.

"మీకు తెలుసుగా శారా అంటే నాకు పంచ ప్రాణాలని . హౌ కెన్ అయ్ లివ్ వితౌట్ హెర్ '' దుఃఖం దాచుకోలేక చేతుల్లో ముఖం దాచుకున్నాడు.

## వరమివ్వని వయ్యారిభామ

వెక్కి వెక్కి ఏడుస్తున్న సంతోష్ దగ్గరకి వెళ్ళి లాలనగా తల నిమిరింది ఆ అందాల దొరసాని, వూరట కలిగిస్తూ.

రోజర్ కళ్ళల్లో రవ్వంత రోషం పుట్టుకు వచ్చింది — ''కమాన్ డోంట్ బి సిల్లీ...'' అన్నాడు యిరువురినీ ముచ్చటగా మందలిస్తూ.

అయినా ఆ అభాగ్యుడ్ని విడిచిపెట్టి ప్రక్కకు జరగలేకపోయింది ఆశ్రితవత్సలి హెలీనా. సౌమ్యమైన చూపుతో భర్తని శాంతింపజేసి తల్లడిల్లిపోతోన్న ఆ చిన్నవాడిని తలదామకో నిచ్చింది తన మెత్తని వులెన్ కోటులో.

కంటికి నచ్చకపోయినా భార్య తీసుకున్న చొరవని కొట్టిపారేయలేకపోయాడు రోజర్. కట్టుకున్న కోమలాంగి కళ్ళ ఎదుటే మరో మగాడ్ని పొదివి పట్టుకుని బుజ్జగిస్తుంటే ఏ మగాడి మనసు కుట్టదు' అమాయనే విషం విలువెల్లా వింపుతూ ?

అయినా ఓర్చుకోగలిగాడంటే రోజర్ ఎంత వుత్తముడో, భార్యని ఎంత బాగా అర్థం చేసుకున్నాడో విడమర్చి వేరే చెప్పాల్సిన పని లేదేమో ? ?

**నిన్న - నేడు**

వర్గ సిద్ధాంతంచేత ప్రభావితంకాని
విప్లవకు గుండెలేదు
వేటికీ దాన్నే రోకటి పాటపాడే
యువతకు బుర్రలేదు
— కప్పగంతుల మల్లికార్జునరావు.

* * *

కాలం చాలా ప్రయోగాలు చేస్తుంది. గాయాలు మాన్పిస్తుంది గాలివానలు వెలిసింప చేస్తుంది వెలుగుని వెలికి తీసుకొస్తుంది. చీకటిని చీల్చి పారేస్తుంది. క్రమం తప్పకుండా మళ్ళీ వాటినే కల్పిస్తుంటుంది. సంతోష్ విషయంలో కూడా ఏమీ పక్షపాతం చూపించలేదు కాలచక్రం, తెల్లవాళ్ళు సృష్టించుకున్న తమ పరభేదంలా. గుండె లోతుల్లో ఏర్పడ్డ అపురూపమైన గాయాన్ని పూర్తిగా మాన్పించలేకపోయినా మనిషిని మాత్రం బాగా కోలుకునేటట్లు చేసింది ఆ మూడు వారాల కాలచక్రం, రకరకాల దొరల సానుభూతితో రంగులరాట్నం వేయిస్తూ.

శారాని శాశ్వతంగా మర్చిపోలేకపోయినా తలచుకుని తలచుకుని తల్లడిల్లటం మాత్రం తగ్గించాడు సంతోష్. .

ఏదో వివరించలేని వుదాసీనత చోటు చేసుకుంది అతడి ఎదలో

ఆఖరికి ఒకరోజు రోజర్ దగ్గరకి వచ్చి భుజం తట్టి ధైర్యం చెప్పాడు.

"ఇలా ఎన్నాళ్ళు చెప్పు... చీర్ అప్ మై ఫ్రండ్... దిస్ ఈజ్ నాట్ ది ఎండ్ ఆఫ్ ది వరల్డ్... ఈ ప్రపంచంలో నీ కోసం నువ్వే బ్రతకాలి... నీ కోసం ఎవ్వరూ బ్రతకరు ... ఎవరో నీ కోసం బ్రతుకుతున్నారనుకోటం పెద్ద పొరపాటు... శారాకు యింకా నీ మీద ప్రేమ పొంగి పొర్లిపోతుందనుకుంటున్నావా ... కమాన్ సంతోష్... ప్లీజ్ కమ్ టు యువర్ సెన్సెస్... అండ్ బిహేవ్ లైక్ ఎగ్రోన్ అప్ మేన్ ...''

మరో వారానికి బాగా తెప్పరిల్లాడు సంతోష్. ఎప్పటిలా హాస్పిటల్‌కి వెళ్తున్నాడు హుషారుగా పని చేస్తున్నాడు.

ఒకరోజు వుదయం వార్డ్ నుంచి తన కన్సల్టేషన్ రూమ్‌కి వెళ్తుంటే రోజర్ ఎదురయ్యాడు.

"హౌ ఆర్ యు టుడే'' అంటూ పలకరించాడు రోజర్‌కెయిన్ కరచాలనం చేస్తూ.

"ఫైన్... జస్ట్... ఫైన్'' అంటూ ఎవరో తరుముకు వస్తున్నట్లు తొందరపడుతూ జవాబూ చెప్పి—

"లిసన్... కెన్ యు స్పేర్ ఎ కపుల్ ఆఫ్ మినిట్స్... ప్లీజ్'' అని అడిగాడు సంతోష్ జాలిగా చూస్తూ.

"ష్యూర్... దానికి కూడా అంత ఆలోచన ఎందుకు... కమాన్ లెట్అజ్ గో'' అంటూ చలాకీగా భుజం తట్టి సంతోష్‌ని అనుసరించాడు రోజర్.

"ప్లీజ్ సిట్ డౌన్ ...''

"యిట్స్ ఆల్ రైట్ సంతోష్ ...'' అంటూ టేబిల్ అంచుమీద కూర్చుని సిగరెట్ తీసి ముట్టించాడు రోజర్ స్నేహితుడి వ్యధ చరిత్ర వినటానికి సంసిద్ధమవుతూ.

సంశయమైన చూపుతో చెప్పలేక అవస్థ పడ్తోన్న సంతోష్ వాలకం చూశాక తనే భంగించి కథని కదలించటం మంచిదనిపించింది రోజర్‌కి.

"వెల్ మై ఫ్రండ్... టెల్ మి... వాట్ కెన్ అయ్ డు ఫర్ యు... సిగరెట్'' అంటూ మరొకటి తీసి సంతోష్‌కి అందించాడు.

తల వూపి త్రిప్పికొట్టి ఆఫర్ చేసినందుకు కనీసం థేంక్స్ అయినా చెప్పకుండా, ఆవేశంగా వుపన్యసించటం మొదలుపెట్టాడు


"ఈ హాస్పిటల్‌లో పనిచేయాటంటే నాకు చాలా కష్టంగా వుంది మరి...''

"వై... వాట్‌ఈజ్ ది మేటర్. .''

"నీకు తెలీందేముంది.. అందరు నా గురించే మాట్లాడుకుంటున్నారు చాటు మాటుగా... శారాకి నాకూ వచ్చిన గొడవంతా అందరికీ తెలిసిపోయినట్లుంది మరి... అయ్ కాంట్ బేర్ దిస్ యిన్సల్ట్స్ ఎనీ లాంగర్ మై ఫ్రండ్...'' అన్నాడు సంతోష్ ఆందోళనగా.

"కమాన్ సంతోష్... డోంట్ బి ఎ

# ఇవేమన పద్యాలు




చీమ కుట్టెనేని చివుకనిపించును
చీమయెంత దాని జీవమెంత
చీమవంటి గురువి సృష్టిలో నెఱుఁగురా
విశ్వదాభిరామ వినుర వేమ.

ఫూల్ ఎవరో ఏదో అనుకుంటున్నారని వూహించుకుని బాధపడ్తావేంటి.. నీకేమైనా పిచ్చా. చూడు బ్రదర్ యింగ్లాండ్‌లో పుట్టి పెరిగావేకాని యింగ్లీష్ వాళ్ళ మనస్తత్వాలు మాత్రం మచ్చుకైనా అర్థంచేసుకోలేదు నువ్వు లెట్ మి టెల్ యు సమ్ తింగ్ మనిషికి అన్నింటికంటే ముఖ్యంగా కావలసింది ఏమిటో

## వరమివ్వని వయ్యారిభామ

తెలుసా ఆత్మ విశ్వాసం దట్స్‌రైట్ మనోబలంలేని మనిషి మంచు ముక్క కంటే బలహీనుడు కరిగి కారిపోటానికి మండు టెండలు అక్కర్లేదు మరి అలాంటి మనిషికి. వేడి నిట్టూర్పు ఒకటి చాలు నీళ్ళు కార్పించటానికి డోంట్ యు ఎగ్రీ...'' రసవత్తరమైన వేదాంతంతో మిత్రుడి మనసు రంజింపచేయటానికి ప్రయత్నించాడు రోజర్

సంతోష్ మాత్రం సందిగ్ధావస్థలోంచి తేరుకోలేక మౌన దేవతకి మొక్కుకున్నాడు ''దిసీజ్ ట్రూ మై ఫ్రెండ్ లెట్ మి టెల్ యు సమ్ తింగ్ ఎల్స్'' మళ్ళీ మొదలు పెట్టాడు రోజర్, ఓ రెండు గుక్కలు సిగరెట్ పొగతో గుక్కతిప్పుకుని —

''మండుటెండల్లో చిక్కుకున్న మనిషి వేడికి తట్టుకోలేకపోయినా— నిలువ నీడ దొరక్కపోయినా బ్రతకటం నేర్చుకుంటాడేకాని మంచు వానకోసం ఎపుడూ ఎదురు చూడడు. మంచులో తడిచిన మనిషి మంట వేసుకుని చలి కాగాలనుకోటంలో తప్పులేదుకాని . బట్టబయలుగా నిలబడి కనిపించని సూర్యుడ్ని వేడి పుట్టించమని కోరటం శుద్ధ వెర్రితనం కాదంటావా చెప్పు . రియల్లీ... మనిషి ఏ దేశానికి చెందినా, మనసు ఏ మతం పుచ్చుకున్నా, శరీరం ఏ రంగు రుద్దుకున్నా మనిషి గుర్తుంచుకోవల్సింది మాత్రం ఒకటి వుంది... ఏ ఎండకి ఆ గొడుగు పట్టటం. యునో అయ్ మీన్ డోంట్ యు?... అందుకే చెప్తున్నాను. తప్పుచేసినా తప్పటడుగు వేసినా తెలివిగా మసలటం నేర్చుకోవాలని. . ఆ మనోబలమే వుంటే బ్రిటిష్ రాణీలా ప్రపంచంలో ఎక్కడైనా చలామణి అవ్వొచ్చు... సారీ... నీకు బేడ్ యింప్రెషన్ యివ్వాలనికాదు ఈ ప్రసంగమంతా . యిది అసలైన సిసలైన నిజం ఆ మనో ధైర్యంతోనే యిప్పటికీ యింగ్లీషు దొరలు ఎక్కడైనా ఎడ్జస్ట్ అయిపోతున్నారు కాదంటావా చెప్పు...''

వుపన్యాసమంతా విని వాడిగా నిట్టూర్చాడు సంతోష్

''అయినా సరే నేను యిక్కడ వుండలేను'' అన్నాడు దృఢంగా దిగుడు బావిలాంటి లోతైన కళ్ళల్లో దిగులు నింపుకుంటూ

''ఆల్‌రైట్ ఎక్కడికి వెళ్దామనుకుంటున్నావు. .''

''కేంబ్రిడ్జ్‌లో కేజాయాల్టీ కన్సల్టెంట్ వేకెన్సీ ఒకటి వచ్చింది బి.ఎమ్.జె.లో. అప్లయ్ చేశాను.''

''ఫెయిర్ ఎనాఫ్ నువ్వు ఆ నిర్ణయానికి వచ్చాక నేను ఏం చెప్పి ఏం లాభం .. బట్ అయ్ కెన్ టెల్ యు దిస్ మచ్.. గుండె ధైర్యం తెచ్చుకో రాటుకీ పోటుకీ తట్టుకో. ఓకె ఆల్ ది బెస్ట్...'' అంటూ కరచాలనం చేసి వెన్నుతట్టాడు రోజర్ ఆప్యాయంగా చూస్తూ

సంతోష్ కళ్ళు చెమర్చాయి ఎనలేని అనుభూతితో! ఏదో తెలియని సంతోషంతో!

[ముగింపు పై వారం]

# వరమివ్వని వయ్యారిభామ

—డాక్టర్ గంధం సాయి రమేష్

"సంతోష్ ... మూడు వారాల పైగా అయినట్లుంది శారా ఆచూకీ ఏమైనా తెలిసిందా" అని అడిగింది హెలీనా ఫేర్‌వెల్ పార్టీ యివ్వటానికి రోజర్ యింటికి ఆహ్వానిస్తే.

"నో..." అన్నాడు సంతోష్ ముక్తసరిగా.

ముఖకవళికలు కనిపెట్టి—"వై డోంట్ యు గోటు పోలీస్" అని అడిగాడు రోజర్ గుచ్చి గుచ్చి చూస్తూ.

"డు యు థింక్ సో ..." కలవరపాటు కనిపించింది సంతోష్ కళ్లల్లో.

"వెల్ ... అందులో తప్పేమీలేదుగా ... వాళ్లకి చేతనైతే సహాయం చేస్తారు... లేకపోతే సారీ అని చెప్తారు... ఏమంటావు" సలహా యిచ్చింది అందాల హెలీనా.

"దట్స్‌రైట్" రోజర్ వంతపాడాడు.

"అవును సంతోష్... వుయ్ మస్ట్ ఫైండ్ హెర్ ... పూర్ సోల్ ఎక్కడుందో ఏం చేస్తుందో... ఏ మాట కామాట చెప్పుకోవాలి సుమా... శారా ఈజ్ ఎ రియల్ నైస్ గర్ల్... కాని అప్పుడప్పుడు అలా పిచ్చిగా ప్రవర్తిస్తుందంతే... మేము ట్రయినింగ్‌లో వున్నప్పుడు కూడా అంతే...తిక్క కుదిరేదాకా మాతో మాట్లాడేది కాదు. అఫ్‌కోర్స్ యు ఆర్ హెర్ హస్బెండు...సో... యు మస్ట్ టేక్‌నో నోటీస్ ఆఫ్ ఆల్ దిస్''' హెలీనా ఏదో చెప్పుకుపోతోంది. ఎవరు వింటున్నారో ఎవరు వింటంలేదో పట్టించుకోకుండా.

"ఆల్‌రైట్ డార్లింగ్... యిప్పుడదంతా ఎందుకు కాని... లెటజ్ సెలిబ్రేట్... టెల్ మి మై ఫ్రెండ్...వాట్ వుడ్ యులైక్ టు హేవ్... జిన్ అండ్ టానిక్ ఆర్ వోడ్కా అండ్ లెమనేడ్..."

మాటల మధ్య అడ్డుతగిలాడు రోజర్

( గత సంచిక తరువాయి )

కళ్ళసైగతో ముద్దుల యిల్లాల్ని మెల్లగా మందలిస్తూ.

లాంజ్ యూనిట్‌లో భద్రంగా దాచిపెట్టుకున్న మదిర పానీయాల్ని బయటకు తీసి తలొక్క గ్లాసులో తల తిక్క వదిలించేటంత మత్తు పానీయం పోసి, జిహ్వా జివ్వనేలా షరబత్ కలిపి అందించాడు రోజర్ "దేర్ యు ఆర్"అంటూ.

భర్త ఆంతర్యం పసికట్టిన హెలీనా మూతి తిప్పుకుని చిరునవ్వుతో చిరుకోపం కప్పిపుచ్చుకుంటూ తన గ్లాసు అందుకొని కిచెన్‌లోకి వెళ్ళింది నీరాలో నంజుకోవటానికి సేండ్‌విచ్ తయారుచేసే నెపంతో.

అదే తేడా భారతీయ నారీమణికీ, ఆంగ్లేయ అభ్యుదయ యువతికీ. భర్త ఏమన్నా పడి వూరుకోవటం, అనాదిగా ఆంధ్రదేశపు ఆడదినేర్చుకున్న అపురూపమైన విద్య. ఎదురుతిరిగి వెటకరించగలగటం పడమటి దేశాల పడతులు అలవాటు చేసుకున్న ఆదర్శం. అందుకే ఏర్పడిందేమో తూర్పుకీ పడమరకీ అంత వ్యత్యాసం ??

*　　*　　*

స్నేహితుడి సలహామీద ఆఖరికి పోలీసు రిపోర్టు ఇవ్వటానికే నిశ్చయించుకున్నాడు సంతోష్ ఎందుకైనా మంచిదని.

వివరాలన్నీ ఓ పెద్ద ఫిర్యాదుల పుస్తకంలో ఎక్కిస్తూ ఎదుటి వ్యక్తిని పై నుంచి క్రింది వరకూ పదే పదే పరికిస్తూ ప్రారంభించాడు, డిటెక్టివ్ పి; సి. డేవిడ్ కార్టర్, పెద్ద ఉపోద్ఘాతంతో చిన్న వుపన్యాసం.

"లుక్... డాక్టర్ సంతోష్... నీభార్య చేసిన పని తప్పో వప్పో తేల్చి చెప్పటం చాలా కష్టం... పైగా అది పోలీసువారి వృత్తి వ్యాపారం కూడా కాదు... యు నో వాట్ అయ్ మీన్ డోంట్ యు ?"

ఎంత తెల్లగావున్నా ఆ పోలీసుదొర వెకిలిగా చూస్తూ పళ్ళు యికిలిస్తుంటే చూడవికృతంగా కనిపించాడు సంతోష్‌కి. అయినా చేసేది లేక తల వూపాడు నిస్సహాయంగా చూస్తూ నోట్లో తిట్టుకుంటూ.

"అదీకాకుండా ఈ దేశంలో పుట్టి పెరిగిన నీలాంటి యువకుడికి యిక్కడి మనుషులు నడవడికలు నాగరికతలు సరిగ్గా తెలీవంటే ఎవరూ నమ్మరు... అవునా... అఫ్‌కోర్స్ కొత్తలో నీకు కాస్త ఎబ్బెట్టుగా కనిపించి వుండొచ్చు అనుకో... ఎంత అలవాటైనా యిండియన్ మెంటాల్టీ ఎక్కడికి పోతుంది చెప్పు..." దృఢమైన డేవిడ్ కార్టర్ దర్పంగా నవ్వుతూ వెటకరించాడు.

అయినా ఓర్చుకున్నాడు సంతోష్ అవసరం కొద్దీ.

"నీ కెంత స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు వున్నాయో నీ బెటర్‌హాఫ్‌కీ అంతే...కాదంటావా చెప్పు... అలా అని నువ్వు తప్పుచేసి వుంటావు అనటంలేదు... తప్పంతా ఆమెదే అనలేను... యు నో హౌ డెలికేట్ యిస్యూ దిసీజ్... కాని ఒకటి గుర్తుంచుకో డాక్టర్ సంతోష్... నీ భార్యకి నీతో సంసారం చేయటం యిష్టం లేకపోతే యిల్లు విడిచి పోవటంలో కూడా తప్పు లేదేమో... డోంట్ యు ఎగ్రీ? ఎనీ వే... అయామ్ టెరిబుల్ సారీ ఫర్ నాట్ బీయింగ్ ఏబుల్ టు హెల్ప్ యు... ఆమెకి ఏదైనా హాని జరిగితే కాని లేదా ఆమె ఎలాంటి అఘాయిత్యానికైనా తలపెడితే తప్పించి మా పోలీసు డిపార్ట్‌మెంట్ ఏమీ చెయ్యలేదు... ఏ ఏక్షను అయినా తీసుకోటానికి మీ ఆవిడ అడల్ట్ పాపకాదుగా... వాట్ డు యు సే,. యు..సి... డాక్టరు సంతోష్... యివన్నీ కుటుంబ విషయాలు... కేవలం మీరు మీరు చూసుకోవాలి తప్పించి... మేము కలగజేసుకుంటే అంత బాగుండదని నా అభిప్రాయం మరి... మీలాగే డాక్టరు మేము కూడాను . ఏ జబ్బూ లేకుండా ఆపరేషను చేస్తావా నువ్వు... చెప్పు..." అన్నాడు డేవిడ్ కార్టరు ఆఖరికి కరచాలనం చేసి సాగనంపుతూ.

స్కాట్‌లాండ్ యార్డు సృష్టించిన మరో పోలీసు మహాశయుడి దూరదృష్టికీ మేదస్సుకీ మనసులోనే జోహార్లు అర్పించుకున్నాడు సంతోష్— 'మొత్తానికి నీ యింగ్లీషు బుద్ధి, పోలీసు ప్రతిభ పోనిచ్చుకున్నావుకాదు సుమా' అని ముసి ముసి నవ్వులు నవ్వుకుంటూ !

*　　*　　*

సంతోష్‌కి కేంబ్రిడ్జ్ న్యూ ఎడింబ్రుక్స్ హాస్పిటల్‌లో అనుకున్నట్లుగానే కన్సల్టెంట్ జాబు ఖాయం అయ్యింది.

రోజరుకి, హెలినాకీ గుడుబై చెప్పటానికి వెళ్ళాడు.

సాదరంగా ఆహ్వానించి విస్కీపోసి శీతల

పానీయాన్ని వేడిచేసి అందించి స్నేహపూర్వకంగా సాగనంపుతూ "కీప్ యిన్ టచ్ సంతోష్". అంటూ ఎడబాటు ఓర్చుకోలేనంతగా తడబడుతూ దగ్గరకి వచ్చి అతిచనువుగా అతడి పెదవులు చుంబించింది అందాలరాసి హెలీనా, జీవితేశ్వరుడి కంటిలో ఎఱ్ఱజీర ఏర్పడుతుందేమో అన్న జంకులేకుండా.

అయినా తొణకకుండా స్నేహితుడికి విష్ చేసి చిరునవ్వుతో చీరియో చెప్పి పంపాడు రోజర్, ఎదలో చేసిన ఈర్ష్యని మర్యాదతో మభ్యపెడుతూ.

కేంబ్రిడ్జిలో చిన్న ఫ్లేట్ అద్దెకు తీసుకున్నాడు తాత్కాలికంగా.

వచ్చిన ఓ వారంకే హెలీనా ఫోనుచేసి సంతోష్ క్షేమసమాచారాలు అడిగింది అనురాగపూర్వకంగా.

సంతోష్ హృదయం ఎనలేని సంతోషంతో ఎగిరి గంతేసింది, ఆ దొరసాని యిల్లాలు చూపిస్తున్న అపురూప ఆదరణకి.

పనికి కాస్త అలవాటు పడ్డాక ఓ రెండు వారాల తరువాత ఒక రోజున— తన కన్సల్టింగు రూమ్‌లో కూర్చుని క్రిందటిరోజు జూనియరు డాక్టర్లు చూసిన కేసు రిపోర్టులు, ఎక్సురేలు పరీక్షిస్తున్నాడు సంతోష్.

అంతలో సిస్టరు గాలిదుమారంలా తలుపైనా తట్టకుండా పరుగెత్తుకు వచ్చింది, అతడి పనికి భంగం కలిగిస్తూ.

"డాక్టరు సంతోష్... ఆయామ్ ఎఫ్రయిడు... దేర్ హేజ్ బీన్ ఎ రోడ్ యాక్సిడెంట్... హైవే పోలీసులు ఫోన్ చేశారు... కారు క్రేష్ అటవిక్టిమ్స్ సస్టెయిన్డ్ సీరియస్ అని చెప్పాడు... అయ్ తింక్ షి ఈజ్ అన్ కాంషస్..." అంది నిలువెల్లా వణికిపోతూ.

"ఆల్ రైట్ సిస్టర్ మెక్‌నైట్... టేక్ యిట్ ఈజీ...విల్ యు ? కంగారుపడ్డ మనిషి కాలుజారటం చాలా తేలిక... నిదానమే ప్రదానం అర్థమయ్యిందా... లిజన్ టు మి... గెట్ ఎ ట్రాలీ రెడీ... ఆక్సిజన్... ఎయిర్‌వేస్... ట్రెకియాస్టమీ సెట్... డై మోర్ఫిన్... యిన్ఫ్యూషన్ సెట్... యునో ఆల్ దట్ స్టఫ్... డోంట్ యు..."అంటూ, మధ్యవయసు దాటినా నడిరేయిలో మిలమిలలాడుతున్న తారలా మెరిసి



పోతోన్న ఆ దొరసాని నర్స్ భుజంతట్టి ధైర్యం చెప్పి బయటకు పంపించాడు సంతోష్.

ఓ అయిదు నిముషాలు సుదీర్ఘంగా ఆలోచిస్తూ కూర్చుని ఆఖరికి ఫోన్ ఎత్తి "ఔట్ సైడ్ లైన్ ప్లీజ్" అన్నాడు ఆత్రుతగా,ఎవరికో ఫోన్ చేసే వుద్దేశంతో. అంతలో బ్లూలైట్లు మెరిపించుకుంటూ, సైరన్ మ్రోగించుకుంటూ వచ్చింది, ఏంబులెన్స్ మరో యిద్దరు హైవే పెట్రోలింగ్ పోలీసుల మోటర్ సైకిళ్ళతో పాటు. సంతోష్‌తోపాటు ఓ ముగ్గురు జూనియర్ డాక్టర్లు, నలుగురు నర్సులు ఎదురెళ్ళారు కేజుయాల్టీ గుమ్మంలోకి.

"సారీ డాక్... పేషెంట్ ఈజ్ ఆల్ రెడీ... వుయ్ డిడ్ ఎవ్రీ తింగ్ వుయ్ కుడ్‌డు..." చావు కబురు చల్లగా చెప్పాడు ఎంతో అనుభవం గడించిన ఆ అంబులెన్స్ అసిస్టెంట్.

"లెట్ మి చెక్" అంటూ అందరినీ ప్రక్కకు త్రోసి ఏంబులెన్స్‌లోకి వెళ్ళాడు సంతోష్ హడావిడిగా.

ఆత్రుతగా ముందుకువంగి మోకాళ్ళమీద కూర్చుని ఆ మగువ ముఖంమీద కప్పివున్న తెల్లటి దుప్పటిని తొలగించి చూశాడు.

మరుక్షణం సంతోష్ ముఖం వివర్ణమయింది. కాళ్ళక్రింద ఏంబులెన్స్ కృంగి ఎక్కడో పాతాళంలోని మృత్యుకుహరంలోకి కదిలి పోతోంది అనిపించటంతో కెవ్వున కేకవేశాడు, కంపించిపోతూ.

బయట నిలబడ్డ వైద్య సిబ్బంది ఒకరి ముఖాలు ఒకరు చూసుకున్నారు ఎదురు చూడని ఆర్తనాదానికి.

మరో కుర్రదొర డాక్టరు వెంటనే ఏంబులెన్స్‌లోకి వురికాడు.

"వాటీజ్ ది మేటర్ డాక్టర్ సంతోష్...



ఈజ్ ఎనీ తింగ్ రాంగ్" అని ఆడిగాడు డాక్టర్ సెర్బీ విషయం అవగాహన చేసుకోలేక అవస్థపడూ్త, బొమ్మలా నిలబడిపోయిన తన బాస్ వైపు ఆరాటంగా చూస్తూ.

"షి ఈజ్ మై వైఫ్ రిచర్డ్..." అన్నాడు సంతోష్ దుఃఖం దిగమింగుకుని ఆ మృతదేహంవైపు పిచ్చిగా చూస్తూ.

"మైగాడ్" కలవరపడటం కుర్ర డాక్టరు వంతు అయ్యింది.

మనసులోని శోకం మహాసముద్రమై వుప్పొంగుతుంటే, కన్నీటి తడితో కళ్ళు వింతగా మెరుస్తుంటే ఎనలేనివిచారంతో వూగిపోతున్నాడు సంతోష్. అతడి మెదడు ఆలోచనలో్త అల్లలాడటం లేదు; ఏదో తెలియని నిశ్శబ్దతతో నిండిపోయింది. శారాపోయిందన్న బాధకంటే యింకేదో చెప్పలేని సంబరపాటు అతగాడ్ని ఆవరించుకుంది; ప్రళయం వెలిశాక ఏర్పడే ప్రశాంతతలా. తెలివితప్పి ఎక్కడ పడిపోతాడో అన్న భయంతో రెండు చేతులో్త సంతోష్‌ని పట్టుకుని – "కమాన్ సర్ ... దేరీజ్ నతింగ్ వుయ్ కెన్ డు నౌ ..." అంటూ బయటకు తీసుకువచ్చాడు రిచర్డ్ సెర్బీ.

చుట్టూ మూగిన హాస్పిటల్ సిబ్బంది తెల్లపోయి చూశారు ఆ దృశ్యాన్ని ఏం చెయ్యాలో తోచక, యిచ్చిన 'కీ' అయిపోయి ఆగిపోయిన ఆటబొమ్మల్లా నిశ్చలంగా నిలబడిపోతూ.

ఇద్దరు ముగ్గురు కలిసి సంతోష్‌ని అతని ప్రయివేటు గదిలోకి తీసుకువెళ్ళికూర్చోపెట్టారు.

సిస్టర్ మైక్ నైట్ తొందర తొందరగా వేడివేడి కాఫీ కలిపి తెచ్చి యిచ్చింది బాస్‌కి.

అంతలో పోలీస్ కానిస్టేబుల్ జాక్సన్ వచ్చాడు తన పని నిర్వర్తించటానికి.

"ఉయ్ ఆర్ ఆల్‌సో అప్‌సెట్ ఎబౌట్ యిట్ డాక్టర్ సంతోష్ ... అయామ్ సారీ ... వాట్ ఎ ట్రేజడీ ... బట్ స్టిల్ ... అయ్ గాట్ టు డు మై డ్యూటీ ... కెన్ అయ్ అస్క్ యు ఫ్యూ క్వశ్చన్స్ ..." అన్నాడు నేర్పుగా.

"ప్లీజ్ ... డు ..." జవాబిచ్చాడు సంతోష్ గంభీరంగా.

"చనిపోయిన వ్యక్తి మీ భార్యే అని నిర్ధారణగా చెప్పగలరా ..."

డైరీ తెరిచి సంతోష్ చెప్పబోయేదంతా ఎక్కించుకోటానికి సిద్ధమయ్యాడు పి. సి. జాక్సన్ ఆసక్తిగా చూస్తూ.

"ఆమె చేతికి వెడ్డింగ్ రింగ్ వుంటుంది.. తీసి చూస్తే మీకే తెలుస్తుంది. ఆ వ్యక్తి ఎవరో ..." అన్నాడు సంతోష్ తల్లడిల్లిపోతూ.

జాక్సన్ వెంటనే వెళ్ళాడు విషయం ఏమిటో వెలిపుచ్చటానికి.


మరో అయిదు నిముషాలకి తిరిగివచ్చి ఓ బంగారపు టుంగరం టేబిల్ మీద వుంచాడు సంతోష్ కళ్ళు చెదిరేలా.

"యు ఆర్ రైట్ డాక్టర్... అఫ్‌కోర్స్ ఈ ఒక్క వుంగరం ఆధారంగా చేసుకొని ఆ వ్యక్తి ఫలానా అని మీరు నేను చెప్పితే సరిపోదు అనుకోండి... కరొనర్‌కి నచ్చచెప్పాలి... నమ్మించాలి...ప్రొసీజర్ అంతా మీకు తెలుసుగా మరి యిలాంటి కేసుల్లో పోలీసుల పరిస్థితి ఎలా వుంటుందో... ఎనీవే... పరిస్థితులు అలాంటివి కావటంవలన... మీలాంటి పేరు ప్రతిష్టలున్న పెద్ద డాక్టర్ మాట ఎవరూ కొట్టిపారేయరు కదా...దట్‌టూ... దిసీజ్ ఎ వెరీ బేడ్ ఏక్సిడెంట్... కారు స్మేష్ అవ్వటమే కాదు పూర్తిగా బర్న్ అవ్వటంవలన విక్టిమ్ ఐడెంటిఫికేషన్ కనిపెట్టే అవకాశం లేకపోయింది ... డ్రైవింగు లైసెన్సు, బేంకర్స్ కార్డ్స్...యింకా చాలా పెర్సనల్ వస్తువులున్న వేనిటీ బాగు దొరికింది కాని, బాగా కాలిపోయాయి అందులో వున్నవన్నీ నామరూపాలు లేకుండా..."

సంతోష్ కళ్లల్లో ఏదో తెలియని కంగారు కదలాడింది క్షణకాలం. ఆవేదన కప్పిపుచ్చుకోటానికి అరచేతుల్లో ముఖం దాచుకుని ముడుచుకుపోయాడు సంతోష్.

"సారీ టు కాజ్ యు గ్రీఫ్ డాక్టర్ సంతోష్...ఎనీవే మీరు పాజిటివ్‌గా ఐడెంటిఫై చేశారు కాబట్టి వుయ్‌డోంట్ హేవ్ టు వర్రీ ఎబౌట్ ఎనీతింగ్...అయ్ నో షిఈజ్ యువర్ వైఫ్... కాని చిత్రం ఏమిటంటే ఎవరో కాని మీలా అలా వుంగరం మీద పేర్లు చెక్కించుకోరు మరి..." అన్నాడు జాక్సన్ అనుమానం వ్యక్తపరుస్తూ.

సంతోష్ ముఖంలో రంగులు మారాయి. కళ్లల్లో ఏదో తెలియని ఆరాటం పోరాటం



ప్రకటించింది. అదంతా భార్య పోయిందన్న బాధో, యింకేదో జరగబోతోందన్న భయ భ్రాంతులో ఆ అంతర్యామికే తెలియాలి ?

పి. సి. జాక్సన్ అఖండుడు. ముందు ఆలోచించి మరో మెలిక వేశాడు అసలు కధకి. సంతోష్ మాట పట్టుకుని శవాన్ని దహనపర్చనివ్వకుండా కరొనర్స్ యింక్వెస్ట్ ఏర్పాటుచేశాడు మర్నాడే.

సంతోష్‌కి యిష్టంలేకపోయినా చట్టానికి, ముఖ్యంగా పోలీసువారి చాతుర్యానికి తల వంచక తప్పిందికాదు.

"సారీ డాక్టరు... నా డ్యూటీ నేను చేయలిగా మరి... ఈ పరిస్థితుల్లో ఎవరికైనా అనుమానం కలుగొచ్చు... మీ ఒక్కరి సాక్ష్యంలో ఆ నిర్భాగ్యురాలు మీ భార్యే అని నిర్ణయించటం సబబుగా వుండదుగా మరి చట్టం దృష్టిలో... అందులో మీ భార్య మిమ్మల్ని విడిచిపెట్టి ఎక్కడికో వెళ్ళిపోయిందని కూడా చెప్తున్నారు... పైగా ఓ రెండు నెలల క్రితం స్వీండన్ పోలీస్‌కి ఆమె తప్పిపోయినట్లు రిపోర్టు కూడా యిచ్చారను కుంటాను... ఎనీ వే... యిఫ్ యు డోంట్ మైండ్... డాక్... ఏ వర్డు ఆఫ్ ఎడ్వయిజ్..." అన్నాడు జాక్సన్ వుదయం ఎనిమిదింటికే హాస్పిటల్‌కి వచ్చి సంతోష్ వచ్చేవరకూ వేచి వుండి.

"ఏమిటది .." కుతూహలం కనపరిచాడు సంతోష్ తనకు తెలీకుండానే తడబడ్తూ.

"మీ మిసెస్‌కి... చుట్టాలు, స్నేహితులు యిలాంటి వాళ్ళు ఎవరైనా వుంటే ఒకసారి పిలి పించండి... ఎవరైనా యింకొకరు ఆ శవాన్ని చూసి ఆ వ్యక్తి శారా కుమారే అని రుజువు పరిస్తే చాలు కేస్ కొట్టేస్తాడు కరొనరు... డెత్ బై ఏక్సిడెంటు అని డిక్లేరు చేస్తే మీకు యింకేమీ గొడవవుండదు. మరి... వాట్ డు యు సే" అని అడిగాడు జాక్సన్.

"ఆ వ్యక్తి నా భార్యే అని నిరూపించు కొటం కంటే నాకు మాత్రం కావలసింది ఏముంటుంది చెప్పండి... ష్యూరు అయ్‌కెన్ డు సమతింగ్ ఫర్ దట్..." అన్నాడు సంతోష్.

"ఫైన్... డు యు హేవ్ సమ్ ఒన్ యిన్ మైండు..." పరీక్షగా చూశాడు జాక్సన్ దీర్ఘంగా ఆలోచించి నెమ్మదిగా శలవిచ్చాడు సంతోష్.

"అఫ్‌కోర్సు... శారా సిస్టర్ వెండీ వుంది.. పిలిపించమంటారా" అంటూ గుండెల మీదనుంచి బరువు దించుకున్నట్లు అతిగాఢంగా నిట్టూర్చాడు.

"ఓ...దట్స్...స్మేషింగ్... మరి యింత వరకూ చెప్పరే...ఎడ్రస్‌గాని...టెలిఫోన్ నెంబరు గాని వుంటే యివ్వండి యిప్పుడే ఎవరినైనా పంపించి తెప్పిస్తాను..." అన్నాడు జాక్సన్ హుషారుగా.

"మీకు ఆ శ్రమ లేకుండా నేనే ఆ పని చేశాను... డోంట్ వర్రీ... షి విల్ బి హియర్ ఎనీటైమ్ నౌ..." అన్నాడు సంతోష్ శాంతంగా.

జాక్సన్ చూపుల్లో ఓ రకమైన కుతూహలం కుప్పిగంతులు వేసింది. సంతోష్ మాత్రం అదేమీ పట్టించుకొనే స్థితిలో లేడు. ఏదో తెలియని వుదాసీనతతో వుక్కిరిబిక్కిరి అవుతున్నాడు ఆ భారతీయుడు.

వెండీ వచ్చిన వెంటనే మార్చ్యురీకి తీసుకు వెళ్ళి శవాన్ని చూపించారు పోలీసులు. మూర్ఛపోయేటట్లు ముందుకు తూలి వెంటనే నిల ద్రొక్కుకుని రెండుచేతుల్లో ముఖందాచుకుని కన్నీరు మున్నీరుగా ఏడ్చింది ఆ కోమలాంగి తోడబుట్టువు ఎడబాటు భరించలేనట్లు !

సంతోష్ దగ్గరికి వచ్చి మరదలు పిల్లని మక్కువగా దగ్గరకు తీసుకుని అనునయించాడు. ఆంగ్లేయ మర్యాదలు తు. చ. తప్పకుండా పాటిస్తూ ఆ దొరసాని భామిని బావగారి బాహువుల్లో ప్రొద్దుతిరుగుడు పూవయ్యింది వెలవెలబోయిన సుందరమైన ముఖాన్ని దాటు చేసుకోటానికి.

ఆ శవం శారాదే అని వెండీ ధృవపరచిన వెంటనే పి. సి. జాక్సన్ ముఖం విప్పారింది. యింకే తలనొప్పి లేకుండా అంతటితో ఆ కేసు కొట్టిపారేయించవచ్చని, ఆ మాటే అన్నాడు సంతోష్‌తో— "యు కెన్ టేక్ యిట్ ఈజీ డాక్టర్" అని తను తేలికగా వూపిరి తీసి వదులుతూ.

సంతోష్ ముఖంలో ఏదో చెప్పలేని సంతృప్తి చిందులు త్రొక్కింది క్షణకాలం. కాని ప్రక్కనున్న సుందరాంగి చూపుల్లో ఎనలేని తడబాటు తొణికిసలాడింది, ప్రఫుల్లమైన సంతోష్ కళ్ళల్లో సంచలనం సృష్టిస్తూ ?

* * *

అది జరిగిన వారానికే సంతోష్ హోదా పెరిగింది లాటరీలో ప్రయిజు వచ్చినట్లు. యాభైవేల పౌండ్లు ఖరీదుచేసే అయిదు పడక గదులు డిటాచ్డ్ విల్లా కొన్నాడు, కేంబ్రిడ్జ పట్నం పొలిమేరల్లో, ఆస్తులు అంతస్థులు బాగా గడించిన అసలైన దొరలు వుండే ఓ అత్యంత ఆధునికమైన ఎస్టేట్‌లో.

మరింత ఆకర్షణీయమైన ఫర్నిచర్‌తో శోభాయమానంగా సింగారించాడు యిల్లంతా. మరో అయిదారువేల పౌండ్లు ఖర్చుపెట్టి పెరటిలో స్విమ్మింగ్‌పూల్ ఒకటి కట్టించి, చూడముచ్చటగా తీర్చి దిద్దించాడు అందమైన లాన్‌నీ అక్కడ ఇక్కడ పూలమొక్కల్నీ.

"కమాన్... హనీ... లెటజ్ సెలిబ్రేట్" అంటూ ఆ నెరజాణ నడుంచుట్టూ చేతులు బిగించి దగ్గరకు లాక్కుని హద్దు మీరిన లేత గుండెల్ని తన అక్కున నొక్కుకొని ఆప్యాయంగా చుంబించాడు ఆ ముద్ద మందారాల్లాంటి ఎర్రని పెదవుల్ని.

"వుయ్ డిడ్ యిట్... డింట్ వుయ్ ? అంటూ అతగాడ్ని వాటేసుకుని ప్రేమగా ముంగురులు సవరించి, వలపులు కురిపించి లాలించింది, అవకాశం వదులుకోకుండా, ఆ దొరసాని.


"అఫ్‌కోర్స్ వుయ్ డిడ్ యిట్...డార్లింగ్" అన్నాడు పట్టు విడవకుండా.

"ఒన్ మిలియన్ పౌండ్స్. ఈజ్ యిన్ట్ యిట్... మై గుడ్‌నెస్."

ఆ అలివేణి ఆనందం అంతా ఇంతా కాదు.

"ఎంతతేలికగా సంపాదించామో చూశావా" సంతోష్ సంబరపడ్డాడు.

"తేలికేమీ కాదు... పేరుకి నన్ను చంపి మరో శవపేటిక సృష్టిస్తేకాని అసలు పని






## కాలిన గాయాలకు ప్రత్యేక చికిత్స

కాలిన గాయాల బాధే వేరు.
కాలిన గాయాలు చురుక్కుమంటూ నొప్పి పెడతాయి. కాలితే బొక్కులు లేస్తాయి. వాటికి కావలసింది గాయాలను మాన్పే మందు—బర్నాల్ యాంటిసెప్టిక్ క్రీమ్. బర్నాల్ చల్లతనాన్నిచ్చి వెంటనే ఉపశమనాన్నిస్తుంది. బొక్కులు లేవకుండా వెంటనే ఆపుతుంది. కాలిన గాయాలను త్వరగా మాన్పే మందు, బర్నాల్ యాంటిసెప్టిక్ క్రీమ్‌లో ఉంది.

ఎప్పుడూ బర్నాల్‌ని ఇంట్లో ఉంచుకోండి.




# బర్నాల్

కాలిన గాయాలకు ప్రత్యేక చికిత్స

BC 5641


## వరమివ్వని వయ్యారి భామ

జరగలేదు...నీకేంతెలుసు బ్రతికి చావటంలోవున్న బాధేమిటో..."

"ఆ మాత్రం కష్టపడకపోతే మిలియన్స్ ఆఫ్ పౌండ్స్ ఎక్కడనుంచి వస్తాయి అనుకుంటున్నావు..."

"ఆహా... అలాగా... నీకే మగాడిని ఎన్ని కబుర్లయినా చెప్తావు ... ఎన్ని వేషాలైనా వేయిస్తావు... నా స్థానంలో నువ్వుంటే తెలిసొచ్చేంది... ఆ పది పన్నెండు వారాలు వనవాసం చేయలేక చచ్చాననుకో వెండీ ఫ్లాట్‌లో..."

అంది ఆ ముద్దుల మగువ మూతి ముడుచుకుంటూ.

"ఆల్‌రైట్ డార్లింగ్... కామ్ డౌన్... ఎవ్రీ థింగ్ విల్...బి...ఓకె...నౌ... కమాన్ వుయ్ విల్ హేవ్ సమ్ షేంపైన్..." అంటూ యిల్లాల్ని వూరడించి నెమ్మదిగా నడిపించి తీసుకువెళ్లి వెయ్యి పౌండ్లు ఖరీదుచేసే అతి మెత్తని సోఫాలో ఆమెను కూర్చుండపెట్టాడు. ప్రక్కనే తనుకూడా చోటు చేసుకుని గాలి చొరవనంతగా భార్యను హదివి పట్టుకుని, వూపిరాడకుండా ముద్దులవర్షం కురిపించి వుక్కిరి బిక్కిరిచేశాడు సంతోష్, శృంగార సముద్రంలో మునిగి తేలుతూ అంతలో వెండీ వచ్చింది దుమారంలా హడావిడి చేస్తూ.

"హల్లో మైడియర్... ఆర్ యు ఆల్‌రైట్" అంటూ ఎదురువెళ్ళి, స్వేదబిందువులతో తడిసి తమాషాగా మెరుస్తోన్న మరదలు పిల్ల చెక్కిలిమీద సున్నితంగా చుంబించి సుస్వాగతం చెప్పాడు సంతోష్.

విసురుగా అతడ్ని ప్రక్కకుత్రోసి అక్క దగ్గరకి వచ్చి కూర్చుంది కోపంగా.

"ఏమిటంత యిదిగావున్నావ్... నీ బాయ్ ఫ్రెండుతో ఏమైనా గొడవ వేసుకున్నావా ఏమిటి కొంపతీసి" అంది శారా వెటకారంగా నవ్వుతూ.

"రాబర్ట్‌కే... నిక్షేపంలా వున్నాడు... నాలా ఏ దొంగతనంలోనో... దోపిడీలోనో యిరుక్కోలేదుగా అతడు..." ఆవేశం వెళ్ళగక్కింది వెండీ.

"ఆ... ఆ... ఆగు... ఏమిటా దురుసుతనం... ఏం మాట్లాడుతున్నావో కాస్త ఆలోచించి మాట్లాడు... ఆడదానికంత ఆగ్రహం పనికిరాదు... మైడియర్ ముద్దుల చెల్లెలా" పనికి అది శారా గడుసరి నవ్వుతో గుణపాఠంచె...".

"కమాన్ వెండీ... వాట్సీజ్ రాంగ్‌వుయు... ఏమయ్యిందని యిప్పుడు యిలా ఆవేశపడుతున్నావో నాకు అర్థంకావటంలేదు..."

సంతోష్ ముఖం చిన్నబుచ్చుకుంది మరదలి మాటకారితనానికి.

"నా వాటా ఎంత అన్నారు" నిలదీసి అడిగింది వెండీ.

''అనటం ఏమిటి... ముందే అనుకున్నాంగా... ముప్పైవేల పౌండ్ల వరకూ వుండొచ్చని...'' అన్నారు సంతోష్ సీరియస్‌గా.

''నో ... ''

''వాట్ ... '' శారా అరిచింది ఆశ్చర్యంగా.

''నిజం చెప్పాలంటే మీ యిద్దరికంటే ఎక్కువగా నేను కష్టపడ్డాను ... శారాని మరో మనిషి కంటపడకుండా పది పన్నెండు వారాలు దాచిపెట్టడం అంటే మాటలు అనుకున్నారా ... నా బాయ్ ఫ్రెండ్ చాలా మంచివాడు కాబట్టి సరిపోయింది. యింకొకరు అయితే 'యింటికి ఎందుకు రావద్దు అంటుందా' అని సంబంధం త్రెంచుకుని పోయివుండేవాడు ... అంతకంటే ముఖ్యమయ్యిందేమిటంటే ... ఆ కారు ఏక్సిడెంట్‌లో ప్రాణాలు కోల్పోయిన సుందరి మా అక్కే అని నొక్కి చెప్పటం ... అది ఎంత రిస్క్ బిజినెస్సో ఆలోచించారా ... నేను పడ్డ శ్రమకి ముష్టి ముప్పైవేలా ముదుపు ... '' అంది వెండి వ్యంగంగా నవ్వుతూ, విసురుగా చూస్తూ.

''ఆల్‌రైట్ ... ఆల్‌రైట్ ... అయితే నా మాటేమిటి ... ఎవరో ముక్కు ముఖం తెలియని ఆడదాని చేతికి దొంగచాటుగా వుంగరం ఎక్కించి ... అదే నా భార్య అని నమ్మించటం ఎంత పెద్ద నేరమో వూహించావా వెండీ ... ఆ పిల్ల తరపు వాళ్ళెవలైనా విషయం బయట పెడితే నా పరువు మర్యాదలు ఏం కాను శారా బ్రతికి వుందని తెలిస్తే నా బ్రతుకు జైలుపాలు అవుతుంది ... ఏమనుకున్నావో'' అన్నాడు సంతోష్ ఆవేశంగా.

''ఓ.కె. వాట్ ఎబౌట్ ... మి ... దెన్... కట్టుకున్నవాడ్ని మట్టుపెట్టటానికి వ్యర్థ ప్రయత్నంచేసి ... మొగుడ్ని విడిచి పెట్టి ఆఖరికి యింటి నుంచి పారిపోయి ఎక్కడో దాగుని అరణ్యవాసం సాగించి ... చివరికి చచ్చి పోయినట్లు యింట్లో వాళ్ళతో వీధిలో ప్రకటించి...వూరు, వేషం మార్చుకుని ఎందుకు బ్రతికిచావాలి నేను ... నా మీద నా భర్త చేసిన ఎనలేని యిన్సూరెన్స్ డబ్బులు రాబట్టుకోటానికా ... లేక నా సంపాదనని అందరికీ పంచి పెట్టటానికా ... మరి నేను తీసుకున్న రిస్క్ మాటేమిటి అంటారు ... '' శారా మాటలు విసిరింది విసురుగా.

''చూడు వెండీ ... అత్యాశకిపోతే ఆఖరికి ఏమీ దక్కకుండాపోతుంది ... అర్థమయ్యిందా... అందుచేత నా మాట విని యిస్తున్నదాంతో సరిపెట్టుకో'' శాంతంగా సలహా యిచ్చాడు సంతోష్.

''పోలీసులికి చెప్తే ఏం జరుగుతుందో తెలుసా'' బెదిరించింది వెండీ దొరసాని.

''గో ... ఎహెడ్ స్వీట్ హార్ట్ ... మాతో పాటు నీకూ జైలుశిక్ష తప్పదు ... మర్చిపోక. యు ఆర్...ఏన్;..ఏక్సెసరీ ఫర్ ఆల్ దిస్...'' అన్నాడు సంతోష్ కఠినంగా.

వెండీ ముఖం వెలవెలపోయింది. మారు మాట్లాడలేక మౌనంగా కళ్ళు దించుకుంది ఓటమినంగీకరిస్తూ.

భార్యాభర్తలు యిరువురూ ఒకరి నొకరు కౌగిలించుకొని సిగ్గు విడిచి ముద్దులాడుకున్నారు వెండీని మరింత వుడికించటానికి.

''వై డోంట్ వుయ్ ఎంజాయ్ వెండీ ...'' అంటూ దగ్గరకి వచ్చి మూతి బిగించి కూర్చున్న మరదలు పిల్లని లేవదీసి లాలించాడు సంతోష్! భార్య ఏమనుకుంటుందో అన్న సంకోచం లేకుండా చిలిపిగా ముద్దాడుతూ.

వెండీ మాత్రం వుగ్రరూపం ధరించి బావగారిని బలంకొద్దీ దూరంగా త్రోసి, ఈసడించుకుని అక్కడనుంచి వెళ్లిపోయింది.

ఒకరి ముఖం ఒకరు చూసుకున్నారు అసలు విషయం అవగాహన చేసుకోలేక అవస్థపడుతూ?

* * *

హెలీనాకి ఫోన్ వచ్చింది సవతి తల్లి సూబార్కర్ దగ్గర నుంచి. 'నీ దగ్గరకి వెళ్తున్నానని చెప్పి బయలుదేరింది మరి...క్రిస్టీనా యింకా అక్కడే వుందా' అని ఆరాతీస్తూ.

ఆశ్చర్యపోయింది హెలీనా.

''అబ్బే యిక్కడికి రాలేదే ... బోస్టను నుంచి ఎప్పుడు బయలుదేరింది'' అని అడిగింది ఆతృతగా.

సవతి తల్లితో, సవతి చెల్లెలతో తనకి అంతగా సంబంధం లేకపోయినా, వాళ్లతో ఎప్పుడూ విరోధంమాత్రం ఏర్పడలేదు హెలీనాకి.

''రాలేదా... ఏమయ్యిందబ్బా...వెళ్లి వారం పైగా అవుతోంది'' అలజడి గోచరించింది. ఆ తల్లి గొంతుకలో.

''కంగారు పడకుండా ... ఏం జరిగిందో సరిగ్గా చెప్పు.'' అంటూ సమాధానపరిచి సూబా దగ్గర నుంచి వివరాలు సేకరించింది హెలీనా.

వెంటనే భర్తకు ఫోన్ చేసి చెప్పింది.

రోజర్ నివ్వెరపోయాడు.

''డోంట్‌వర్రీ డార్లింగ్‌మెవుయ్ విల్ ఫైండ్ ఔట్'' అని ధైర్యం చెప్పి హాస్పిటల్ నుంచి త్వరగా యింటికి చేరుకున్నాడు ఆ రోజు.

* * *

సంతోష్ సృష్టించిన శవం శారాదికాదనీ, ఆ చనిపోయిన చిన్నది హెలీనా సవతి చెల్లెలు క్రిస్టీనా అనే కన్నెపిల్లదనీ, అంతర్యామి వరమిచ్చినా ఆ విగతజీవి వయ్యారిభామ మాత్రం వరమ్విలేదనీ, ఆ ముగ్గురికీ తెలిసే అవకాశంలేదు అప్పటిలో.

కాని అఖండమైన ప్రజ్ఞతో ఎనలేని ప్రతిభ గడించుకున్న స్కాట్‌లాండ్ యార్డ్ పోలీసు డిటెక్టివ్‌లు మాత్రం స్నిఫింగ్ డాగ్స్ కంటే చురుకుగా నిజాన్ని పసిగట్టగలరనీ, పాలలోంచి వెన్నని చిలికినట్లు నేరాన్ని కూడా వడపోసి వేరు చేయగలరనీ కొందరికే తెలుసు మరి ? ? ?

*[అయిపోయింది]*